ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

సోమవారం 10-11-2025 | పేజీలు: 10


## మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక తనిఖీలు

- జిల్లా వ్యాప్తంగా 46 వాహనాలు సీజ్
- మైనర్ పిల్లల తల్లి తండ్రులతో పాటు 70 మందికి కౌన్సిలింగ్
- మోటారు వాహన చట్టం ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల స్పష్టీకరణ

3లో

# కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

- కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యము కల్పించాలి
- కాంట్రాక్ట్ కార్మికులకు ఖాళీ ఉన్న క్వార్టర్స్ కేటాయించాలి
- సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్

మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి):

సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ ద్వైవార్షిక మహాసభలు ఏవి ఫంక్షన్ హాల్‌లో యాదగిరి సత్తయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.బి.కె.ఎం.ఎస్. కార్యదర్శి పి. మాధవ నాయక్ హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా

9లో



## మారుమూల గిరిజన ప్రాంత పిల్లలు మహిళల ఆరోగ్యంపై చేలగాటం



అంగన్వాడిలో పూర్తిగా కూలిపోయిన గుడ్లు అందించిన వైనం

కాసిపేట నవంబర్ 09 (ప్రజా జ్యోతి)


కాసిపేట మండలంలోని రొట్టెపల్లి గ్రామపంచాయతీ పరిధి మారుమూల గిరిజన ప్రాంతమైన కొత్త తిరుమలాపూర్ గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ టెకం మమత కు సమీప అంగన్వాడి కేంద్రంలో కోడిగుడ్లు అందజేయగా తిందామని ఉడకపెట్టి తీసి చూడడంతో గుడ్లు మొత్తం కుళ్ళిపోయి ఉండటం చూసి ఆచార్యానికి గురయ్యారు మారుమూల గిరిజన ప్రాంతం కావడంతో అధికారుల పర్యవేక్షణ లేక తమ ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని స్థానికులు వాపోయారు చూడకుండా తమ పిల్లలకు గుడ్లు తినిపిస్తే వారి పరిస్థితి ఏమి కావాలని ఆవేదన వ్యక్తం చేశారు బాధితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన గుడ్లు ఇతర ఆహార పదార్థాలు అందజేయాలని తమ ప్రాణాలతో చెలగాటం ఆడుకోవద్దని కోరారు



## ఇటుకల పహాడ్ వద్ద పెద్దపులి సంచారం

మాకిడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి మోహన్ రావు

**సిర్పూర్ (టి) నవంబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని ఇటిక్యాల పహాడ్ గ్రామం వద్ద పెద్దపులి కనిపించ డంతో గ్రామస్తులు భయాందోళ నకు గురయ్యారు. ఈ ప్రాంతం పులులకు ఆవాస కేంద్రంగా మారిందని స్థానికులు తెలిపారు. సిరిపుర్(టి)రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు,గ్రామా ల్లో పెద్దపులి సంచరిస్తూ దాని కదలికలపై ప్రజలకు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తు న్నట్లు మాకిడి ఫారెస్ట్ సెక్షన్ అధికారి వల్క మోహన్ రావు తెలిపారు. ప్రజలు బయటికి వెళ్లొద్దని సూచించారు.



# జిల్లాలో స్వచ్ఛత, నీటిసంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ పై అవగాహన పెంచాలి



**బోథ్, నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్, ఆర్డీవో, అటవీ శాఖ అధికారులను కలిసి సమస్యను విన్నవించిన కాంగ్రెస్ పార్టీ బృందం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి బోథ్ నియోజకవర్గంలోని ఇచ్చోడ, బోథ్, సోనాల, బజార్హత్నూర్, గుడిహత్నూర్ మండలాల్లో ఎర్ర ఇసుక లేనందున ఇచ్చోడ మండలం బాబ్జిపేట గ్రామంలో కడెం వాగు పరివాహక ప్రాంతం నుండి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా కి కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం పసుల చంటి,చట్ల ఉమేష్, అచ్చుతానంద రెడ్డి లు ఇసుక సమస్యలు వివరించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఆర్డీవో ఇకనుంచి ఇసుక సరఫరాకు అంతరాయం లేకుండా ఫారెస్ట్ అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు అందించవలసిందిగా దృష్టికి తీసుకెళ్లారు. ఇచ్చోడ మండల ఇన్చార్జి తాసిల్దార్, సర్వేయర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం బాబ్జిపేట ప్రాంతంలోని ఇసుక రీచ్ లను పరిశీలించి ఫారెస్ట్ మరియు జిల్లా కలెక్టర్ కి భౌతిక వాస్తవ పరిస్థితులను తెలియజేయడం జరిగింది రెండు మూడు రోజుల్లో కేవలం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎంపిడివో మరియు తాసిల్దారుల అనుమతితో ఇసుక సరఫరా జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు

✦ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 9 ,( ప్రజాజ్యోతి ):** జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై నేటి నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18న గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏక కాలంలో జిల్లా వ్యాప్తంగా నాకాబంది

✦ ప్రధాన రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ✦ నంబర్ ప్లేటు ఇన్సూరెన్స్ లేని వాహనాలపై స్పాట్ చాలన్లు

✦ నిషేధిత మద్యం, గంజాయి రవాణా అడ్డుకునే దిశగా నాకాబంది చర్యలు



**నిర్మల్, నవంబర్ 09, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం 05:00 గంటల నుండి 07:00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహన పత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.మరియు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహన చోదకులకు స్పాట్ చలనాలు వేయడం జరిగింది.నిన్న నిర్వహించిన నాకబంది కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 241 స్పాట్ చలనా కేసులు నమోదు కాగా, 46603 రూపాయల జరిమానా విధించడం జరిగింది.ఇంకా 86 వాహనాలకు 18655 రూపాయల జరిమానా విధించడమైనది. అంతే కాకుండా దీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న 248 వాహనాలకు 45010 రూపాయల పెండింగ్ చాలానాల అమౌంట్ వసూలు చేయడం జరిగింది. మరియు 33 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైన ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు అని తెలియ జేశారు. ఈఅంశాలను అన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు.అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం,ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా చట్టవిరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందిలో ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



**కుబీర్, నవంబర్ 09(ప్రజా జ్యోతి):** కుబీర్ మండలంలోని బ్రహ్మేశ్వర్ తండా గ్రామానికి చెందిన జాదవ్ సకరం మాహరాజు ఇటీవల స్వర్గస్తులు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి ఈరోజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ శాసనసభ్యుల వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణ్,మాజీ జడ్పిటిసి శంకర్ చౌవాన్ ఏఎంసీ డైరెక్టర్ అరుణ్,పిఏసిఎస్ డైరెక్టర్ వసత్,మాజీ సర్పంచులు దత్తురాము కాక, దేవేందర్, రోహిదాస్, ఆత్మరామ్, విజయకుమార్ నాయకులు కదం దత్తురామ్, బెల్లల గంగాధర్, మిలింద్, లక్ష్మీకాంత్ మరియు గ్రామస్తులు కూడా ఉన్నారు.

# మొదలైన రోడ్డు నిర్మాణ పనులు

✦ ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**లోకేశ్వరం నవంబర్ 9 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధి పనులలో భాగంగా ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ సిఫారసు మేరకు స్పెషల్ ట్రైబ్ డెవలప్మెంట్ నిధుల కింద అబ్దుల్లాపూర్ నుండి చింతకుంట తండా వరకు 4.4 కిలోమీటర్ల కు గాను నాలుగు కోట్ల 12 లక్షల రూపాయలు వెచ్చించింది సదరు కాంట్రాక్టర్ ఈ పనిని దక్కించుకొని కొన్ని రోజుల క్రితం మొదలుపెట్టి అర్ధంతరంగా పనులను నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోకపోవడంతో గమనించిన ప్రజా జ్యోతి విలేఖరి,రోడ్డు వేశారు అంతలోనే మరిచారు, అసంపూర్తిగా రోడ్డు నిర్మాణ పనులు అనే శీర్షిక ప్రచురించడంతో స్పందించిన రోడ్డు భవనాల శాఖ ఇంజనీర్లు పనిని సదరు కాంట్రాక్టర్ చే ప్రారంభించారు ఈ రోడ్డు పొడవునా అబ్దుల్లాపూర్ నుండి చింతకుంట తండా హెడ్ బిడ్ బైంసా వరకు నిత్యం ప్రయాణికులు పయనిస్తుంటారు ఏది ఏమైనా పనిని ప్రారంభించినందుకు వాహన చోదకులు ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు ఒకవైపు అధికారులకు ప్రజాజ్యోతి యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు



# ఖానాపూర్‌లో జట్టక్క పండుగ ఉత్సాహంగా పాల్గొన్న పట్టణ ప్రజలు

✦ పాత చీపురు చాటలుచెప్పులు బట్టలతో ఊరేగింపు

✦ జట్టక్క వెళ్లిపో లచ్చక్క రా అంటూ నినాదాలతో దద్దరిల్లిన ఖానాపూర్



**ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** జట్టక్క వెళ్ళిపో లచ్చక్క రా అంటూ నినాదాలతో చినిగిపోయిన బట్టలతో విచిత్ర వేషాధారణలతో ఊరేగింపు పట్టణ ప్రజల్ని ఆకట్టుకుంది నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం పట్టణ ప్రజలంతా జట్టక్క పండుగను ఘనంగా నిర్వహించు కున్నారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంగా ఆచారంగా వస్తున్న జట్టక్క పండగను నిర్వహించుకోవడం ఆనవాయితీ పట్టణ ప్రజల బాగోగుల కోసం పాడి పంటలు సమృద్ధిగా పండాలన్న ఆకాంక్షతోపాటు దీర్ఘకాలిక సమస్యలు దూరమవుతాయని ఈ పండుగను జరుపు కున్నారు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరుపుకొని ఈ పండగలో మాసి పోయిన చినిగిన,పాత బట్టలతోపాటు పనికిరాని చెప్పులు చీపుర్లను చేత పట్టుకొని ఊరేగింపుగా పట్టణం లోని పలు వీధుల్లో ఊరేగింపుగా తరలివెళ్లి గ్రామ సరిహద్దు పొలిమేరలో వాటిని వదిలిపెట్టి కట్టు బట్టలతో సహా రెన్కోని వాగు వద్ద స్నానాలు ఆచరించి ఖరీఫ్ పంటలు వచ్చే నూతన ధాన్యపు మొలకలను ఇంటికి తీసుకువచ్చి పూజా మందిరంలో పెట్టి లక్ష్మీదేవిని కొలిచి తీయటి ఆహారాన్ని నైవేద్యంగాఉంచి పూజించారు జట్టక్క ఊరేగింపులో పాడైపోయిన పాత వస్త్రాలు ధరించి చెప్పు చీపురులతో ఒకరిపై ఒకరు కొట్టుకుంటూ జట్టక్క వెళ్లిపో లచ్చక్క రా (లక్ష్మక్క) అంటూ నినాదాలు చేస్తూ డప్పు చప్పులతో నృత్యలతో పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ జట్టక్క పండుగను ఖానాపూర్ తిమ్మాపూర్, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో జరగగ పార్టీల కతీతంగా నాయకులు పాల్గొనగా ప్రతి ఇంటి నుంచి ఒకరు పాల్గొ న్నారు వేలాది మందిగా ఖానాపూర్ బీడీసీ సభ్యులతో పాటు తిమ్మాపూర్ విడిసి సభ్యులు శ్రీరామ్ నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ గాంధీ నగర్ సుభాష్ నగర్ విద్యానగర్ రాజీవ్ నగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ ప్రజలంతా తమ కుటుంబాల్లోంచి తప్పనిసరిగా ఒక్కరు బయలుదేరి వేలాదిగా ప్రజలు ఊరేగింపులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఇందులో ఖానాపూర్ విడిసి సభ్యులు మహిళారపు గంగాధర్ లాండేరి కిషన్ డబ్బా శ్రీనివాస్ చల్ల చంద్రహాస్ కస్తూరి మహేష్ తిమ్మాపూర్ విడిసి అధ్యక్ష కార్యదర్శులు బిసి రాజన్న దేవతి రాజేశ్వర్ కరిపే శ్రీనివాస్ సిరిపురం నాగరాజు మంత్రరాజ్యం దేవేందర్ నాగేందర్ లింగన్న లతోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజురా సత్యం హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ పడాల రాజశేఖర్ కొత్తపల్లి సురేష్ నిమ్మల రమేష్ రాజేశ్వర్ లక్ష్మణ్ అడ్డగట్ల రాజన్న శెట్టి శ్యామ్ తాజా మాజీ కౌన్సిలర్లు జన్నారపు శంకర్ పర్మి లతా సురేష్ కుర్మ శ్రీనివాస్ నాయిని స్రవంతి సంతోష్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలి సంతోష్ మదిరె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

✦ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి

✦ మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి ✦ కార్మికులను పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలి



**నిర్మల్, నవంబర్ 09, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల కేంద్రము లోని పి అర్ టీ యు భవనంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సమావేశానికి బొమ్మెనసురేష్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతు గ్రామ పంచాయతీ కార్మికుల కు ఎన్నికల ముందు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాగ్దానాలు అన్ని విస్మరించి పంచాయతీ కార్మికుల పొట్ట కొడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని ప్రజా పాలన ప్రభుత్వం లో కార్మికులు పస్తులు ఉండాలానని పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులందరిని పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదులక్షలు నిర్ణయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈనెల 11న సిఐటియు జిల్లా రెండో మహాసభలు నిర్మల్ జిల్లా కేంద్రంలోని రిటైర్ పెన్షన్ ఉద్యోగ సంఘ భవనంలో నిర్వహించబోతున్నాం అని తెలిపారు.ఈ మాసభకు సిఐటియు రాష్ట్ర నాయకులు, సీఐటీయూ అనుబంధ రంగాల నాయకులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయగలనని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో నాగరావు, సంజీవ్, రాగరాజు, రాజన్న,రాజేందర్,లక్ష్మి,మల్లయ్య లక్ష్మి, బాపూరావు తదితరులు పాల్గొన్నారు





# మైనర్ డ్రైవింగ్ పై ప్రత్యేక తనిఖీలు

**నిర్మల్, నవంబర్ 09, (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ డా: జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఈరోజు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించబడింది.ఈ డ్రైవ్‌లో మొత్తం 46 మైనర్ డ్రైవింగ్ వాహనాలు సీజ్ చేయబడినవి. మైనర్లు మరియు వారి తల్లిదండ్రులు కలిపి మొత్తం 70 మందికి స్థానికంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. మోటారు వాహనాల చట్టం ప్రకారం మైనర్ల వాహన నిర్వహణకు వాహన యజమానియైన తల్లిదండ్రులదే బాధ్యత అని ఎస్‌హెచ్‌వోలు హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు తల్లిదండ్రులు పూర్తి బాధ్యతను తీసుకోవాలని వారు సూచించారు.ఈ తనిఖీల్లో జిల్లాలో ఉన్న అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.

# నేడు ఖానాపూర్ నియోజక వర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు నియోజకవర్గంలోని వాళ్లు ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాల్లో సోమవారం పాల్గొనున్నారు మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మధ్యాహ్నం 2 గంటల 20 నిమిషాలకు పెంబి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ మధ్యాహ్నం 3 గంటలకు కడెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ అనంతరం మధ్యాహ్నం 3 గంటల 20 నిమిషాలకు కడెం మండలం కొండుకూరు గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం (ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటల 40 నిమిషాలకు కడెం మండలం పాండవపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటల 20 నిమిషాలకు దస్తురాబాద్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారు. సాయంత్రం 4 గంటల 50 నిమిషాలకు దస్తురాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తార రాణి ఎమ్మెల్యే పిఎ సునీల్ తెలిపారు



# రిమ్స్ హాస్పిటల్‌లో అన్నదానం

**ఆదిలాబాద్ టౌన్ నవంబర్ 09 (ప్రజాజ్యోతి ):** ఆదిలాబాద్ పట్టణం లో సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిమ్స్ హాస్పిటల్ లో సత్య సాయి నిత్యాన్నదాన కార్యక్రమం లో భాగంగా ఆదివారం స్వర్గీయ శ్రీమతి సంగెం గిర్మాబాయ్ స్మారకర్థ0 గాను న్యాయవాది సుధీర్ కుమార్ సంగెం అన్నదానం నిర్వహించారు.గత పది సంవత్సరాలనుండి ప్రతీ సంవత్సరం నవంబర్ 9 అన్నదానం నిర్వహిస్తున్నారు.ఈ బృహత్ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది శ్రీ అమరేందర్ రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది శ్రీ దయాకర్, జిల్లా లీగల్ డిఫెన్సె కౌన్సిల్ న్యాయవాది శ్రీ దాసరి గంగారాం, న్యాయవాది శ్రీ వెండి భద్రిశ్వర్, సంగెం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు శ్రీ చిలుకూరి మహేందర్ రెడ్డి, సలీమ్, శుభాష్, అంబయ్య మరియు సత్య సాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. నిరంతరం జరుగుతున్న అన్నదానం వల్ల ఎంతో మంది పేదల కడుపు నింపడం అభినందనీయం అని, అన్నదానం నిర్వహిస్తున్న సుధీర్ కుమారు సంగేమ్ ను వారు అభినందిచారు.

# మౌలానా అబుల్ కలాం ఆజా ద్ జయంతి

**విద్యార్థులకు వ్యాసరచన పో టీలు**

**పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** మౌలానా అబుల్ కలాం ఆజా ద్ జన్మదినోత్సవ వేడుకలు ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘ నంగా జరుపుకున్నారు. మౌ లానా అబుల్ కలాం ఆజాద్ ఒక ప్రముఖ భారతీయ స్వా తంత్ర్య సమరయోధుడు, పం డితుడు, భారతదేశపు తొలి వి ద్యాశాఖ మంత్రి. ఆయన అస లు పేరు 'మొహియుద్దీన్ అహ్మ ద్', 'అబుల్ కలాం' అనేది బిరు దు, 'ఆజాద్' కలం పేరు. ఆయ న నవంబర్ 11, 1888న మ క్కాలో జన్మించారు. దేశ విద్యా వ్య వస్థను రూపొందించడంలో కీ లక పాత్ర పోషించారు. ఆ యన జన్మదినం నవంబర్11న భార తదేశంలో జాతీయవిద్యా దినోత్సవంగా జరుపుకుంటా రు. ఈ సందర్భంగా వారి జన్మ దినము పురస్కరించుకొని జి ల్లా కేంద్రంలోని బాలక మందిర్ ఉన్నత పాఠశాలలో జావా ఎన్ జి వోల బేస్ ఆధ్వర్యంలో వివి ధ పాఠశాలల విద్యార్థులకు అ బుల్ కలాం అజాద్ ప్రాముఖ్య త గూర్చి వ్యాస రచన పోటీ లను నిర్వహించారు. అనంత రం బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ, బెస్ట్ ఫ్రెండ్స్ ఎన్ జి ఓ ఆధ్వర్యంలో ఉర్దూ సేవలంది స్తున్న ఉపాధ్యాయులకు, కవు లకు సన్మానం చేశారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మాజీ డిసిసి అధ్యక్షు లు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ అబుల్ కలాం అజాద్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడి గా, భారత స్వాతంత్ర్య ఉద్య మంలో చురుకుగా పాల్గొన్నార న్నారు. స్వాతంత్ర్యం త ర్వాత భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా బాధ్యత లు స్వీకరించారు. దేశ విద్యా వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. విద్య యొక్క ప్రాముఖ్యత కొరకు ఆ యన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం తలపెట్టిన సొ సైటీ సభ్యులను అభినందిం చారు.





# అంతరిస్తున్న కలలు

**యక్షగాన పగటి వేషగాళ్ల కళాకారులకు పెన్షన్ కల్పించాలి**

**ఖానాపూర్ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** పొట్ట కూటి కోసం కోటి తిప్పలు పడుతున్నతెలంగాణ సంస్కృతి సాంప్రదాయా యక్షగాన కళాకారులను ప్రభుత్వాలు ఆదుకొని పెన్షన్ కల్పించాలని గ్రామాల్లో విదివిదిన ఇంటింటా తిరుగుతూ పగటి వేషగాళ్ల కళాకారులు కోరుతున్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో ఆదివారం తమ కల ప్రదర్శనను కల్పిస్తూ సాగించారు అనాదిగా వంశ పరంపర ఈ వృత్తిని నమ్ముకొని సంవత్సరంలో రెండు నెలలు తమకు కేటాయించిన గ్రామాల్లో తిరుగుతూ భిక్షాటన సాగించి పొట్ట పోసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు సనాతన ధర్మం గా పెద్దలు నిర్దేశించిన గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీతోపాటు వీధుల్లో తిరుగుతూ తమ కలలను కలలను ప్రదర్శిస్తున్నామని అన్నారు సంస్కృతి సంప్రదాయాలకు నిలయంగా హైందవమత సాంప్రదాయాలకు చెందిన ఆధ్యాత్మిక ధోరణిలో భారత రామాయణంలోని వేషధారణలో పద్యాలతో ప్రతి ఇంటి ముందు ప్రదర్శనతో వారిని అకట్టుకొని సనాతన ధర్మాన్ని కాపాడుతున్న తమకు శాశ్వత ప్రతిపాదికన ప్రభుత్వాలు కల్పిస్తున్న ఇతర వృద్ధాప్య అంగ వైకల్యాల పెన్షన్ విధానంలో వీధి వేషగాళ్ల మైన యక్ష జ్ఞాన కళాకారులమైన తమకు ఉపాధి కల్పించేందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి నివేదించి ఆదుకోవాలని అన్నారు కర్ణాటక యక్షగానంలో ప్రావీణ్యమై ఉమ్మడి ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాల్లో స్థిరపడ్డ తమ కుటుంబాలు తెలంగాణలోని మహబూబ్నగర్ కర్ణాటక బార్డర్ తో పాటు నిజాంబాద్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పలు కుటుంబాలు దీన్నే వృత్తిగా స్వీకరించి కాలం గడుపుతున్నామని కళాకారులు మిరియాల గణేష్ దేవిదాస్ కాలభైరవులు అన్నారు మ్యాజిక్కులు జిమ్మిక్కులు కాకుండా తెలంగాణ కళాఖండాల్ని ప్రజల ముంగిట్లోకి పగటి వేషధాలుగా అష్ట కష్టాలు పడి మేకప్ వేసుకొని తబలా తాంబుర్ర వీణ వాయిద్యాలతో ప్రజల్ని ఆకట్టుకుంటున్న తమకు కుటుంబ పోషణ నేపథ్యంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమకు నెలవారి పెన్షన్ విధానాన్ని కళాకారుల కోటాలో కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పాలకవర్గాన్ని కోరుతున్నారు

# ఆర్‌కే6 -కృష్ణ కాలనీ శివాలయ ప్రాంగణంలో కాల భైరవ గుడి నిర్మాణం

**మంచిర్యాల ,9,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** మంచిర్యాల జిల్లా ఆర్ కే 6 -కృష్ణ కాలనీ లోని శివాలయ ప్రాంగణంలో కాల భైరవ గుడి నిర్మాణం అలాగే కాల భైరవ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభఈ కార్యక్రమాన్ని ఈ నెల 12,13 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు బరుపతి మారుతి, అధ్యక్షుడు కొల్లూరి మల్లేష్ జనరల్ సెక్రటరీ బోరే శ్రీనివాస్ క్యాషియర్ బద్రి శ్రీకాంత్, రాగిడి రాజు, అందే రాజ్కుమార్,నరేష్, సందీప్, మహేశ్,మరియు అయ్యగారు సూర్యప్రసాద్ సిద్ధాంతి కోరారు. . ఈ కార్యక్రమం మందమర్రి కామాఖ్య పీఠం బురుదగూడెం వారితో ప్రతిష్టా కార్యక్రమం ఉంటుందని 13 న ప్రతిష్ట కార్యక్రమం తర్వాత అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున భక్తులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, ఈ కార్యక్రమానికి భక్తులు తమ



వంతు సహాయ సహకారాలు అందించ గలరని కమిటి సబ్యులు కోరారు .

# పదోన్నతులు పొందిన తోటి విద్యార్థులకు సన్మానం

**జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రంలోని 1986-87 లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రమోషన్ పొందిన నాలుగురు పూర్వ విద్యార్థులను తోటి పూర్వ విద్యార్థులు జన్నారం మండల కేంద్రంలోని పీ ఆర్ టీ యూ భవన్ లో ఘనంగా సన్మానించారు.జగిత్యాల లో జిల్లా మైనార్టీ కార్పొరేషన్ వెల్పర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పొందిన ఆర్. చిత్రు పటేల్, ఉట్నూర్ మండలం లో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయునిగా పదోన్నతి పొందిన సీ హెచ్. లక్ష్మణ్,మంచిర్యాల మహిళ పోలీస్ స్టేషన్లో ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన దస్తగిరి, జగిత్యాలలో ఏ ఆర్ ఎస్ ఐ గా పదోన్నతి పొందిన జీ నర్సయ్య ను ఘనంగా సన్మాని%శీ%చ్చారు.ఈ కార్యక్రమం లో 30 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పీఆర్ టీయూ మండల ప్రెసిడెంట్ కట్టా రాజమౌళి, సంఘం నాయకులు అనుముల రాజన్న, రాజారావులు చిత్రు పటేల్ ను సన్మానించారు





# పదవీ విరమణ పొందిన ప్రతి బొగ్గు పెన్షనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ను జీవన్ ప్రమాణ్‌లో సబ్మిట్ చేయాలి

✦ సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్



**మంచిర్యాల ,9,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** పదవీ విరమణ పొందిన ప్రతి బొగ్గు పెన్షనర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ జీవన్ ప్రమాణ్ పోర్టల్ లో సబ్మిట్ చేయాలని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్‌లు ఆదివారం తెలిపారు. సింగరేణి పదవీ విరమణ తర్వాత కార్మికులు ప్రతి సంవత్సరం నవంబర్ నెల లో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడం మనకు తెలిసిందే, కానీ డిజిటలైజేషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకారం కార్మికులు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి డిజిటల్ విధానంలో మనకు అవగాహన కొరకు సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని. దానిలో భాగంగా హన్మకొండలో అనుకున్న ప్రకారం లేకపోతే స్తానిక కార్మికుల కోరిక మేరకు తమ బి ఎంఎస్ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి చొరువ తీసుకొన్న మేరకు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులుగా తాము సిఎంపిఎఫ్ అధికారు లను సంప్రదించి హన్మకొండలో కూడా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వడానికి డిజిటల్ విధానంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగిందన్నారు .నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిఎంపిఎఫ్ కమీషనర్ హరి పచోరీ, సిఎంపిఎఫ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ గోవర్ధన్ వారి సిబ్బంది కూడా పాల్గొన్నారు. సింగరేణి పదవీ విరమణ కార్మికులకు లైఫ్ సర్టిఫికెట్ డిజిటల్ ద్వారా సబ్మిట్ చేసిన వాటి ప్రింట్ తీసు పత్రాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కూడా పాల్గొన్నారు. సుమారు వంద మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు హాజరు అయ్యారు . రాబోయే రోజుల్లో మాజీ కార్మికుల సమస్యలపై బిఎంఎస్ ప్రత్యేక దృష్టి సారించి కనీస సౌకర్యాలు, మెడికల్, పెన్షన్ పెరుగుదల, గ్రాట్యుటీ తదితర సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని నిర్ణయించామని, 8 లక్షల మెడికల్ 15 లక్షలకు పెరిగేల కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో సాదిస్తామని సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బిఎంఎస్ నాయకులు పులి రాజారెడ్డి, మండవ రమాకాంత్ లు ఆశ భావం వ్యక్తం చేశారు . కోల్ ఇండియా, సింగరేణి వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు మాజీ కార్మికుల సమస్యలపై బిఎంఎస్ మాత్రమే ప్రత్యేకంగా అసోసియేషన్ రిజిస్టర్ చేసి సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నదని కావున లో తమ యూనియన్ లో చేరి భలోపేతం చేయగలరని వీరమనేని రవీందర్ రావు రాష్ట్ర పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు దామోదర్, సత్యనారాయణ, మాదవ రావు, శాస్త్రి, హస్సన్ లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఇద్దరు కమిషనర్ లకు సింగరేణి పదవీ విరమణ తర్వాత కార్మికులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఆత్మీయ సన్మానం చేసారు . ఇంకా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సబ్మిట్ చేయని వారు చేయించు నేడు ( 10) ఉదయం 10 గంటలకు పబ్లిక్ గార్డెన్స్ లోకి వచ్చి సేవలను ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఏమైనా సందేహం, సమస్య కు సంబంధించిన సమాచారం కొరకు 9440368045సెల్ నంబర్ ద్వారా సంప్రదించాలని రాష్ట్ర సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరమనేని రవీందర్ రావు సూచించారు .

# సీపీఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపును విజయవంతం చేయాలి

**కలవేన శంకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు**

**మంచిర్యాల, 9,నవంబర్, (ప్రజాజోతి ):** సీపీఐ వంద సంవత్సరాల శతజయంతి ఉత్సవాల ముగింపు సభ ఖమ్మం లో డిసెంబర్ 26 న విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ కోరారు. సిపిఐ మంచిర్యాల జిల్లా సమితి సమావేశం సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ ఇప్పకాయల లింగయ్య అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సమావేశం లో ముఖ్య అతిధి గా కలవేన శంకర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాట్లాడుతూ, సిపిఐ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ 26 న సిపిఐ శత జయంతి వేడుకల ముగింపు సభ ఖమ్మం లో జరుగనుందని ఈ సభ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఈ నెల 15 న ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు బస్ జాత ప్రారంభం కానుందన్నారు. ఈ జాతలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాతీయ నాయకులు చాడ వెంకట రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ దేశం లో ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమాలతో ముందుకు సాగుతుందని, సిపిఐ పార్టీ,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రణాళోదిలిన విటి అబ్రహా%శీ%, పి నర్సయ్య,బాశెట్టి గంగారాం,గుండా మల్లేష్ లాంటి అనేక మంది నాయకులు ప్రాణలోదిలారన్నారు. నిజాం నవాబ్ కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచింది సిపిఐ అని, తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నిలబడింది సిపిఐ పార్టీ,కార్మిక వర్గ ఉద్యమాలకు నాయకత్వం వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి,మేకల దాసు,జోగుల మల్లయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలిందర్ అలీ ఖాన్,చిప్ప నర్సయ్య,దాగం మల్లేష్,కారుకూరి నగేష్ ,మిట్టలపల్లి శ్రీనివాస్,లింగం రవి తదితరులు పాల్గొన్నారు.






# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కడెం,నవంబర్ 9(ప్రజా జ్యోతి):** మండలం లోని లింగాపూర్ గ్రామం జడ్పి హెచ్ ఎస్ పాఠ శాల 2010-2011 సంవత్సరం పూర్వ విద్యార్థులు 15 సంవత్సరాల తర్వాత ఒక దగ్గర కు చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాల ను నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత ఆత్మీ య సమ్మేళన నిర్వహించుకుని, ఇలా కలవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కల నెరవేరేనా?

✦ సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్. ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్



**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ లో సింగరేణి యాజమాన్యం తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కల నెరవేరేనా అని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్.ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులతో సింగరేణి యాజమాన్యం 7, నవంబర్,2025 న స్ట్రక్చర్ సమావేశం జరిపిందని, ఈ సమావేశంలో పెండింగులో ఉన్న కార్మికుల సమస్యలతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల వైద్య పరమైన అంశాలపై చర్చ జరుగగా, వాటిలో సింగరేణికి భారమైన వైద్య ఖర్చులు తగ్గించడానికి హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని, సింగరేణి హాస్పిటల్ లో చేరిన రిటైర్డ్ ఉద్యోగులకు సీపీఆర్ ఎం ఎస్ కార్డులో నిమ్స్ టారిఫ్ 40 శాతం ను రికవరీ చేయరాదని, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారన్నారు. ఇందుకు ప్రతి ఫలంగా సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు కోసం ఆసక్తి గల సంస్థల నుంచి దరఖాస్తులకు చివరి తేదీ గా 12, అక్టోబర్,2025 లోగా నిర్ణయించిందన్నారు.అదేవిదంగా నిరుడు అక్టోబర్ నెల లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీపీఆర్ ఎం ఎస్ కార్డు పరిమితిని 10 లక్షలకు పెంచుతామనే ఇచ్చిన హామీ నేటి వరకు అమలుకు నోచుకోలేదని అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘం తో అంగీకరించిన అంశాలను ఒక్కొక్కటి అమలు పరుస్తున్న సింగరేణి యాజమాన్యం హైదరాబాద్ లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు, కరువు భత్యం లేని తక్కువ పెన్షన్ , వైద్య ఖర్చులు భరించలేని వృధ్యాప్యం, కార్డు పరిమితి నిండిపోయి అభాగ్యులుగా బ్రతుకున్న రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు అపరిమిత ఉచిత వైద్యం అందించేందుకు కృషి చేస్తారని నేడు జరుగబోయే స్ట్రక్చర్ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల వైద్య సమస్యలను ప్రస్తావిస్తారని విశ్రాంత ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తున్నారని తెలిపారు.

# ఎస్టిపిపి ని సందర్శించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఐఆర్ఎస్



**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం ఐఆర్ఎస్ ఆదివారం మంచిర్యాల జిల్లా లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. సి ఎం డి తో పాటు సింగరేణి డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం తిరుమల రావు కూడా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టిపిపి ఈడి సిహెచ్ చిరంజీవి , ఎస్టిపిపి జిఎం ఎం నరసింహారావు లు సిఎండి ఎన్ బలరాం కి పూల మొక్క అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎండి బలరాం, ప్లాంట్ ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రం పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సీఎం డి మాట్లాడుతూ, త్వరలో మూడో యూనిట్ కి సంబంధించి భూమి పూజ ఉండబోతుందని,, కాబట్టి అధికారులు అన్ని రకాలుగా తగిన ఏర్పాట్లు చేసుకో వాలన్నారు. అలాగే మూడవ ప్లాంట్ ను సకాలంలో పూర్తిచేసేలా ప్రణాళికలు చేయాలనీ అధికారులను ఆదేశించారు. అనంతరం మిథనాల్ ప్లాంట్ ను కూడా సందర్శించారు.. మిథనాల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసు న్నదని, ప్రస్తుతం ట్రయల్ రన్ చేపడుతున్నారని మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అనంతరం " నీటి బిందువు- జలసింధువు " కార్యక్రమంలో భాగంగా ఎస్టిపిపిలో నిర్మించిన నీటి కుంటలను పరిశీలించారు.. ఐదు నీటి కుంటలను నిర్మించగా నేడు అవి జలకలతో నిండుకుండలా కనిపిస్తు న్నాయనీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టిపిపీ ఈడి సిహెచ్ చిరంజీవి , జిఎం ఎస్టిపిపి ఎం నరసింహారావు, జీఎం(పిసిఎస్) మదన్మోహన్, ఎజిఎమ్ సోలార్, ఎస్. శ్రీనివాస్ , సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులు,, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , ఇతర ఎస్టిపిపీ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవనోపాధి మరింత బలోపేతం కావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం : మంత్రి వివేక్ వెంకటస్వామి



**మంచిర్యాల, 9, (ప్రజాజ్యోతి):** మత్స్యకారుల జీవనోపాధి మరింత బలోపేతం కావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి తెలిపారు జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని చేపల మార్కెట్‌లో ఆదివారం పర్యటించిన మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, త్వరలో షేక్‌పేట్ ప్రాంతంలో ప్రత్యేకంగా ఆధునిక సదుపాయాలతో చేపల మార్కెట్ నిర్మాణం చేపడతామన్నారు. మత్స్యకారుల జీవనోపాధి మరింత బలోపేతం కావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని అదే విధంగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యువ నాయకుడు నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నవీన్ యాదవ్ విజయం సాధిస్తే, షేక్‌పేట్ డివిజన్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి అన్నారు. తరువాత స్థానిక వ్యాపారులతో స్నేహ పూర్వకంగా మాట్లాడిన మంత్రి వారి సమస్యలను తెలుసుకుని చేపలను కొనుగోలు చేశారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ఇంటింటి ప్రచారంలో మంత్రులతో శ్యామ్ నాయక్

**మంత్రి శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లతో శ్యామ్ నాయక్ కలసి ఇంటింటి ప్రచారం**



**ఆసిఫాబాద్, నవంబర్ 9 ప్రజా జ్యోతి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయమే లక్ష్యంగా ఆదివారం ప్రచారం వేగం పెంచింది. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ఎర్రగడ్డ ప్రాంతంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. నవీన్ యాదవ్ గెలిస్తే ప్రజల సమస్యలను మరింత వేగంగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ నాయకుడు దీపక్ ముండే, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచారం సందర్భంగా స్థానిక ప్రజలు నేతలను ఘనంగా ఆహ్వానించారు.

# గూడెంలో భక్తుల సందడి

- భారీగా తరలి వచ్చిన భక్తులు
- వ్రతాలు ఆచరించిన 572మంది దంపతులు

**దండేపల్లి,నవంబర్ 9(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం హాలిడే కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది. ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 572 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.





# గోదావరిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం.

**జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి):** జన్నారం మండల కేంద్రానికి చెందిన ఐరన్ హార్డ్వేర్ దుకాణ యజమాని గుండ శ్రావణ్(33) శనివారం రోజున బాదంపెల్లి గోదావరి నది స్నానానికి వెళ్లి గల్లంతయిన విషయం తెలిసిందే. సాయంత్రం వరకు గాలించిన ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం దాదాపు 8.30 నిమిషాలకు యువకుడి మృత దేహం లభించింది. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. మృతుడి తండ్రి గుండ లచ్చన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ అనూష తెలిపారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాల టీచర్లను వేధింపులకు గురి చేస్తున్న సోమిని కాంప్లెక్స్ ఎస్ ఈ ఆర్ పి నందారం పై చర్యలు తీసుకోవాలని..

**సోమిని కాంప్లెక్స్ హెడమాస్టర్ కు వినతి పత్రం... కాంప్లెక్స్ ఉపాధ్యాయులు.**

**చింతలమానేపల్లి :నవంబర్ 09,(ప్రజాజ్యోతి ),ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం లోని సోమిని కాంప్లెక్స్ లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను, సి ఆర్టీ ఉపాధ్యాయులను విధులు సక్రమంగా ప్రతి రోజు పాఠశాల లకు వెళ్లి విద్యాబోధన చేసిన విధులకు రాలేదంటూ గైర్హాజరు అంటు పై అధికారులకు స్టేట్మెంట్ పంపి, తప్పుడు నివేదికలు పంపి ఇబ్బందులు పెడుతున్నారని,స్కూల్ గ్రాంట్ మమ్ము లను బెదిరించి సంతకాలు పెట్టించుకోని బిల్లులు తీసుకున్నారని, లేదంటే సస్పెండ్ చేపిస్తా అంటు న్నారని, ఈఎస్ సి ఆర్ పి వల్ల విధులు నిర్వహించే పరిస్థితిలో లెమని చేసిన చేయనట్లు అప్సెంట్ వేస్తూ మమ్ములను ఇబ్బందులు పెడుతూ నానా అవస్థలు పడుతున్నామని, విద్యాబోధన చేయలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పై సోమిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య కు వినతి పత్రం అందజేశారు. ఏది ఏమైనా క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి వేధింపులకు గురిచేస్తున్న ఎస్ సి ఆర్ పి నందారం పై చట్ట పరమైన చర్యలు తీసుకోని మమ్ములను వేధింపుల నుండి కాపాడాలని,.ఇట్టి విషయం పైసోమిని కాంప్లెక్స్ ఎస్ సి ఆర్ పి,ని చరవాణి ద్వారా వివరణ కోరగా నేను వేధింపులు చేయడం లేదని, ఒక వేళ నా పరంగా తప్పు చేస్తే నేను బాధ్యత వహిస్తానని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ను చరవాణి ద్వారా వివరణ కోరగా విధులు నిర్వహించిన తప్పుడు నివేదికలతో ఉపాధ్యాయులను సస్పెండ్ చేపిస్తున్నరని అన్నారు. ఏ టి డబ్లు చరవాణి ద్వారా సంప్రదించగ,స్పందించలేదు. ఎస్ సి ఆర్ పి పై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు వేడుకొనుచున్నారు.





## సింగరేణి సీఎండి ఎన్. బలరామ్ రామగుండం-1, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఆకస్మికంగా విస్తృత పర్యటన

**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ఆదివారం రామగుండం-1 ఏరియా అలాగే శ్రీరాంపూర్ ఏరియాల్లో ఆకస్మికంగా విస్తృత పర్యటనలను చేపట్టారు. రామగుండం పర్యటన అనంతరం ఆయన శ్రీరాంపూర్ ఏరియాలోని ఐకెఓసి గనిని సందర్శించి, ఉత్పత్తి, ఓవర్‌బర్డెన్ తొలగింపు తదితర లక్ష్యాల సాధనపై సమీక్షను నిర్వహించారు.తదుపరి, ఐకెఓసికి సమీపంలో జలధి పేరుతో ఏర్పాటు చేసిన నీటి బిందువు జలసింధువు మినీ చెరువును సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన మినీ పార్క్ మరియు బ్యూటీఫికేషన్ పనులను స్వయంగా పరిశీలించి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఇ, ఎం) ఎం. తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఆసిఫాబాద్ టౌన్, నవంబర్ 9 ప్రజా జ్యోతి :** అక్రమ గుడుంబా రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు కొనసాగిస్తున్నారు. ఆదివారం ఉదయం ఆసిఫాబాద్ మండలం ఎప్పల్ నావేగావ్ బస్ స్టాప్ వద్ద తనిఖీలు నిర్వహించిన టాస్క్ ఫోర్స్ బృందం, అక్రమంగా గుడుంబా తరలిస్తున్న టేకం చిలుకయ్య ఎప్పల్ నావేగావ్ ను పట్టుకుంది. పోలీసులు అతని వద్ద నుండి 10 లీటర్ల గుడుంబాతో పాటు బజాజ్ డిస్కవర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలి అని సూచించారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాణా ప్రతాప్, ఎస్ఐ రాజు కందూరి, హెడ్ కానిస్టేబుల్ మహ్మూద్, కానిస్టేబుల్స్ సంజీవ్, దేవేందర్ పాల్గొన్నారు.

## జైహో భారత్ జైహో 3వ జాతీయ సమావేశం

**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** జైహో భారత్ జైహో 3వ జాతీయ సమావేశం ఉపానిషాత్ హాల్, ఖాల్సా స్ఫూర్తి ఎల్.బి నగర్ హైదరాబాద్ లో ఆదివారం జరిగింది. ఇందులో భాగంగా 8,9 నవంబర్ 2025 శనివారం, ఆదివారం రెండు రోజులు భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల వారు పాల్గొన్నారు. అన్ని మతాల వారు, కులాల వారు సమతావాదం అనే దృక్పథంతో ఈ సమావేశంను ఏర్పాటు చేశారు ఈ సమావేశం లో మంచిర్యాల నుంచి తెలంగాణ రాష్ట్ర బి.సి మహిళా కన్వీనర్ అలాగే హైకోర్టు మహిళ న్యాయవాది పేరం అలేఖ్య, రాష్ట్రీయ హిందూ పరిషత్ స్టేట్ లీగల్ సెల్ న్యాయవాది కొట్టే నటేశ్వర్ మాజీ స్టేట్ గోరక్ష వైస్ ప్రెసిడెంట్, రాజ్ యాదవ్ తదితర ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల్లో కిష్టాపూర్ విద్యార్థుల విజయకేతనం



**జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి):** వారధి ఫౌండేషన్ హైదరాబాద్,రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవి విరమణ పొందిన మోహన్ కంద ఐఏఎస్,ఫౌండర్ చైర్మన్ గా వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ,జిల్లా పరిషత్, మోడల్ స్కూల్స్,ఇతర ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆంగ్లంపై పట్టు సాధించాలని అదే రకంగా కమ్యూనికేషన్ స్కిల్స్ పైన విద్యార్థులను ప్రగతి సాధించాలనే సంకల్పంతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న వ్యాసరచన, డిబేట్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిష్టాపూర్ విద్యార్థులు పాల్గొని విజయకేతనం ఎగరవేశారు.ఇండియా ర్యాంక్స్ 130 అవుట్ ఆఫ్ 193 కంట్రీస్ హ్యూమన్ డెవలప్మెంట్ ఇండెక్స్ రిపోర్ట్ 2025" అనే అంశంపై వ్యాసరచన పోటీలలో కట్ల సాకేత,ఈర్ల రిషిక,దుంపటి అక్షిత లు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అలాగే సామాజిక మద్దతు,జీవన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ ముఖ్యమైనవి అనే అంశం పై డిబేట్ పోటీలలో పాల్గొన్న సేపూరి అరవింద రాణి, కొలిమికుంట వర్షిత, కొత్తపల్లి త్రివేద మూడో స్థానం సాధించారు.వీరికి నగదు బహుమతితో పాటు ప్రశంస పత్రాలను ఆన్లైన్ ద్వారా అందజేశారు.గత మూడు సంవత్సరాల నుండి వరుసగా ఇదే పాఠశాల విద్యార్థులు విజయం సాధిస్తున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండ రాజన్న,గైడ్ టీచర్స్ దాముక కమలాకర్, గోవర్ధన చారి, ప్రకాష్ లు ఉన్నారు.

## జైహో భారత్ జైహో 3వ జాతీయ సమావేశం





**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** జైహో భారత్ జైహో 3వ జాతీయ సమావేశం ఉపానిషాత్ హాల్, ఖాల్సా స్ఫూర్తి ఎల్.బి నగర్ హైదరాబాద్ లో ఆదివారం జరిగింది. ఇందులో భాగంగా 8,9 నవంబర్ 2025 శనివారం, ఆదివారం రెండు రోజులు భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల వారు పాల్గొన్నారు. అన్ని మతాల వారు, కులాల వారు సమతావాదం అనే దృక్పథంతో ఈ సమావేశంను ఏర్పాటు చేశారు అందరూ బాగుండాలి, అందులో మనం ఉండాలి, సమత వాదం ఉద్దేశం సర్వమత సమ్మేళనం జయహో భారత్ ఉద్దేశము. అందరినీ గౌరవించాలి అన్ని జీవాలను కాపాడాలి అందరికీ సహాయపడాలి ప్రకృతి మనకు అన్ని ఇస్తుంది కాబట్టి వాటికి లేని వైరం మనకు ఉండొద్దని అందరూ ఐక్యంగా ఉండాలని హ్యూమానిటీ ఈక్వాలిటీ స్పిరిచువాలిటీ కోసం పాటుపడాలను వక్తలు అన్నారు. ఈ సమావేశం లో మంచిర్యాల నుంచి తెలంగాణ రాష్ట్ర బి.సి మహిళా కన్వీనర్ అలాగే హైకోర్టు మహిళ న్యాయవాది పేరం అలేఖ్య, రాష్ట్రీయ హిందూ పరిషత్ స్టేట్ లీగల్ సెల్ న్యాయవాది కొట్టే నటేశ్వర్ మాజీ స్టేట్ గోరక్ష వైస్ ప్రెసిడెంట్, రాజ్ యాదవ్ తదితర ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ నృత్యంలో ప్రతిభ కనబరిచిన ప్రధానోపాధ్యాయురాలు జి శారద

**కాసిపేట నవంబర్ 09 (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని స్టేషన్ పెద్దనపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న జి శారద శాస్త్రీయ నృత్యంలో ప్రతిభ కనబరిచారు శాస్త్రీయ నృత్యంలో ఉత్తమ ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అఖిల భారత సర్వీస్ సంగీత నృత్య, నాటక పోటీలను నిర్వహించగా.ఈ పోటీల లో శాస్త్రీయ నృత్య విభాగంలో కాసిపేట మండలంలోని పెద్దనపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న జి శారద ఉత్తమ ప్రదర్శన చేసి ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ నీర జాక్షి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వరస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి సాంబమూర్తి, మండల ఉపాధ్యాయులు అభినందించారు.



# అంగన్వాడీ లో ఎక్స్పెయిరీ అయిన మిల్లెట్స్ పంపిణీ

✦ పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఆందోళన

**ఆసిఫాబాద్ నవంబర్ 09 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కసాబ్ వాడి అంగన్వాడీ కేంద్రం లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ తరపున పంపిణీ చేసిన మిల్లెట్స్ (ధాన్యాలు) పై వివాదం చెలరేగింది. స్థానిక తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం, పంచిన మిల్లెట్స్ ప్యాకెట్లపై ఉన్న ఎక్స్పెయిరీ తేదీ 07-11-2025 కాగా,09-11-2025, అంటే రెండు రోజుల క్రితం మిల్లెట్స్ గడువు ముగిసినట్లు తేలింది. ఈ విషయం బయటపడటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఇందిరమ్మ అమృతమా? లేక ఇందిరమ్మ విషమా?" అంటూ వారు ప్రశ్నించారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని వారు విమర్శించారు. అయితే అంగన్వాడీ సిబ్బంది తమ వాదనలో, మాకు ప్రభుత్వం నుంచి ఏ వస్తువులు వస్తాయో అవే మేము పిల్లలకు పంచుతున్నాం. వాటి గడువు తేది గురించి మేము పరిశీలించలేదని" తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, పరిశీలన చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




పిల్లల ఆరోగ్యంపై ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకుండా ఉండేందుకు వైద్య శాఖ సిబ్బందిని తక్షణం పరీక్షలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారులకు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలి

**ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా**

**సీఎండి బాలరామ్ కు వినతిపత్రం**

**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి అధికారులకు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీ బకాయిలను వెంటనే చెల్లించాలన సంస్థ సీఎండీ ఎన్. బలరాం కు ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా, ఇతర అధికారులు వినతిపత్రం ఇచ్చారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ను ఆకస్మికంగా సందర్శనకు వచ్చిన శ్రీ ఎన్ బలరాం ను కలసి వేడుకున్నారు. సింగరేణి సంస్థ సీఎండీ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉద్యోగులకు, కాంట్రాక్టు వర్కర్ లకు అనేక సంక్షేమ కార్యక్రమాలను సీఎండి చేపట్టారు. వాటిలో ఉద్యోగులకు ఒక కోటి ప్రమాద బీమా సౌకర్యం కలిపించారు. అలాగే ఉద్యోగులకు వారి డిపెండెంట్ లకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే లక్ష్యంతో హైదరాబాదులో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు, అలాగే కాంట్రాక్టు కార్మికులకు 50 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం, స్పెషల్ ఇన్సెంటివ్ అందించడం, ఈఎస్ఐ పథకం అమలు చేయడం జరుగుతుంది. అలాగే పవర్ ప్లాంట్ ఉద్యోగుల పిల్లల కోసం సీబీఎస్సీ పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారు. ఇటీవల సిబీఎస్సీ పాఠశాల అనుమతి లభించింది దానిని వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభిం చనున్నారు. అలాగే అధికారుల సమస్యలపై కూడా సీఎండి సానుకూలంగా స్పందించి అధికారులకు చెల్లించాల్సిన పిఅర్పి గురించి మంచి నిర్ణయం త్వరలో తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎస్టిపిపి అధికారుల సంఘం అధ్యక్షులు డి పంతులా, అధికారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం అధికారులకు 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు రావాల్సిన పీఆర్పీబకాయిలను వెంటనే చెల్లించాలని కోరమన్నారు. అలాగే 2007 నుంచి 2014 వరకు పెండింగ్ లో ఉన్న సింగరేణి అధికారుల పీఆర్పీ బకాయిలను చెల్లించాలని హై కోర్టు తీర్పు ఇచ్చిందని, వాటిని కూడా త్వరగా చెల్లించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో సింగరేణి కార్మికుల పిల్లలు ఐఐటి / ఐఐఎం లో సీటు పొందితే ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడం, ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతున్నదని, కానీ అధికారుల పిల్లలకు అలా ఇవ్వడం లేదన్నారు. కాబట్టి ఇక నుంచి అధికారుల పిల్లలు ఐఐటి / ఐఐఎం లో సీటు పొందితే వారికీ కూడా ఈ ఫీజు రీయింబర్స్మెంట్, ఉచిత విద్యుత్ సౌకర్యంలను కల్పించాలన్నారు. అధికారులందరూ తమకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి 100 శాతం కృషి చేస్తున్నారని, పి ఆర్ పి విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లయితే వారు నూతన ఉత్సాహంతో మరింతగా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.ఇప్పటికైనా యాజమాన్యం అధికారుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తుందని ఆశిస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జిఎం ఎస్టిపిపి శ్రీ ఎం నరసింహారావు,, జీఎం(పిసిఎస్) అండ్ (ఓ%డ%ఎం) మదన్మోహన్, కార్యవర్గ సభ్యులు సిఎంఓఎఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి పంతులా, సెక్రటరీ సంతోష్ కుమార్ , వైస్ ప్రెసిడెంట్1 జనగామ శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్2 అప్పారావు, శ్రీ కేవి శ్రీనివాస్ , శ్రీ రమేష్ , జాయింట్ సెక్రటరీ శ్రీమతి శ్యామల, మోబిన్ , ఠాకూర్ మోహన్ సింగ్, బి శంకర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.





# నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా హీరో సుమన్ తో కలిసి శ్యామ్ నాయక్ ప్రచారం

**ఆసిఫాబాద్ నవంబర్ 09 ప్రజా జ్యోతి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ఆదివారం యూసుఫ్గూడలో గడప గడప ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రచారంలో ఆయనతో పాటు ప్రముఖ సినీ నటుడు హీరో సుమన్ కూడా పాల్గొనడం స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. వీరిద్దరూ స్థానిక ప్రజలను కలుసుకుని నవీన్ యాదవ్ విజయం కోసం ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, న్యాయం, సమానత్వం కోసం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. హీరో సుమన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకత్వంలో ప్రజలకు నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుంది అని పేర్కొన్నారు.

# యువత ఆన్ లైన్ గేమ్ లకు, మత్తు పదార్థలకు అలవాటుపడి మోసపోవద్దు

**మంచిర్యాల, 9,నవంబర్ (ప్రజాజ్యోతి ):** యువత ఆన్ లైన్ గేమ్ లకు, మత్తు పదార్థలకు అలవాటుపడి మోసపోవద్దని, భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దని వక్తలు అన్నారు. అమిరిశెట్టి భూమయ్య స్మారకార్థం, ఆయన కుమారు లైన అమిరిశెట్టి మల్లేష్ ,రాజ్ కుమార్ , అమిరిశెట్టి భూమయ్య ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమి రిశెట్టి రాజకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థల జోలికి పోకుండా ఫిట్ ఇండియా, ఫిట్ మంచిర్యాల, ఫిట్ ఎన్టీఆర్ నగర్ గా గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు. అంతేకాకుండా యువతకు క్రీడల వలన శరీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు నేడు యువత అత్యధిక టీములతో తన తండ్రి అయిన అమీర్ శెట్టి భూమయ్య స్మారకార్థం నిర్వర్తిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు ఈ క్రికెట్ టోర్నమెంట్లు భవిష్యత్తులో కూడా ప్రతి సంవత్సరం నిర్వహిస్తామన్నారు. ఈ టోర్నమెంట్ లో ఎన్టీఆర్ నగర్ నుంచి మొత్తం యువకులు ఆరు టీమ్స్ గా వారం రోజుల పాటు నిర్వహిస్తారు...ఈ టోర్నమెంట్ లో ఎన్టీఆర్ యువత టీమ్స్ జనసేన టీం,కాక కింగ్ టీం, ఎన్ఎంఎస్ ఎక్సెల్ టీం, సాయిరాం టీం, సిఎస్కే వారియర్ టీములు పాల్గొన్నారు జట్టులకు స్వాగతం పలికి ప్రారంభించారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి




పులి రాజా రెడ్డి, ఎం. రమాకాంత్, చవ్వ మహేష్, టి.ఎస్. పవన్ కుమార్ (స్టాండరైజేషన్ కమిటీ సభ్యులు), అపాని శ్రీనివాస్ (వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్.సి.ఎం.కె.ఎస్), వై. సారంగపాణి (ప్రధాన కార్యదర్శి, ఎస్.సి.ఎం.కె.ఎస్) తదితరులు పాల్గొని పలు విషయాల పై మాట్లాడారు. ముఖ్య అతిథి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, ఈ పోరాటం జాతీయ నాయకులు కె.లక్ష్మారెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్నదని దన్నారు. కాంట్రాక్టర్ మారినప్పటికీ పాత కార్మికులను కొనసాగించాలనే నిబంధనను యాజమాన్యంతో అమలు చేయించగలిగింది భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) మాత్రమేనని తెలిపారు. అలాగే, కాంట్రాక్ట్ కార్మికులకు ఐఎంఇ -పి ఎంఈ కింద 2,500 చెల్లింపు వ్యవస్థను సింగరేణిలో అమలు చేయించింది కూడా బీఎంఎస్ అని అన్నారు.. కాంట్రాక్ట్ కార్మికుల జీతాల పెంపు, బోనస్ అమలు, సెక్యూరిటీ గార్డులకు ఖాకి యూనిఫాం అమలు వంటి అనేక సాధనాలు బీఎంఎస్ కృషితోనే సాధ్యమయ్యాయని ఆయన వివరించారు.రాబోయే రోజుల్లో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం క్రింది ముఖ్య అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, ఈ మహాసభలో వాటిపై పలు కీలక తీర్మానాలు ఆమోదించబడినట్లు తెలిపారు.కోల్ ఇండియా మాదిరిగా హై పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో తక్షణమే అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబ సభ్యులకు కోల్ ఇండియా విధానంలో వైద్య సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు నివాస క్వార్టర్లు, వారి పిల్లలకు విద్యా సౌకర్యాలు అందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రతా హక్కులు, బోనస్, గ్రాచువిటీ, పింఛన్, సెలవులు మొదలైనవాటిని తక్షణమే అమలు చేయాలని తీర్మానాలు చేశారు. అలాగే, ఈ తీర్మానాల అమలుకై దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పులి రాజా రెడ్డి కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. చవ్వ మహేష్ అధ్యక్షులుగా, వేణుగోపాల్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీమతి నిర్మల ఉపాధ్యక్షురాలిగా, ఇనుపనూరి నాగేశ్వరరావు డిప్యూటీ జనరల్ సెక్రటరీగా, మాధవ రెడ్డి కోశాధికారిగా ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సెక్రటరీలుగా పలువురిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. కొత్త కమిటీ సభ్యులకు నాయకులు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల సమస్యలపై ఆసిఫాబాద్‌లో జిల్లాస్థాయి సమావేశం

**సిర్పూర్ (టి) నవంబర్ 9,ప్రజా జ్యోతి ప్రతినిధి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్టి ప్రభుత్వ ఉన్నత జెడ్ పి ఎస్ హెచ్ పాఠశాలలో 1991- 92 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలిం గన సమ్మేళనం కరుణాకర్ గౌడ్, ఏజాజ్ అహ్మద్ ఖాన్, ప్రభాకర్, రావుజీ, నాగరాదే రాజు,విద్యుత్ శాఖ ఏడి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీ య కలింగన సమ్మేళన కార్యక్రమా నికి అప్పటి పూర్వ అధ్యాపక గురువులైన మల్లయ్య,దిగంబర్, కిష్టయ్య, జగదీష్, సాంబశివ్, శాంత, ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అట్టి సందర్భంలో పూర్వ విద్యార్థులు,అక్షర అఖండ జ్యోతిలై వెలిగించిన గురు మూర్తు లకు స్వాగతం శుభ స్వాగతం విద్యార్థులం పూర్వ విద్యార్థులం ఈ పుడమి యదలో వికసించినా విద్యకు సుమాలం చదువులమ్మ ఒడిలో నేర్చిన విద్య బుద్ధుల వెలుగులు ప్రసాదించి నడిపిన మా గురువులు ఆటల పోటీలో ఆడిన ఆటలు విజయం సాధించి పొందిన బహుమతులు బహు భారత భావి పౌరులు చెయ్యాలనే లక్ష్యసంకల్పంతో అల్లర్లు చేయ కుండా అదుపులో మమ్మల్ని ఉం చి మమ్ము బెత్తములతో దండించి క్రమశిక్షణలో పెట్టి అక్షర శిక్షణలో మాకు అక్షరం నేర్పి అక్షరకాండ జ్యోతులై వెలిగించిన గురువు మూర్తులకు స్వాగతం శుభ స్వాగతం అంటూ ఆహ్వానించిన అనంతరం గురువులను పూల దండలతోసత్కరించి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గత 1991-92 సంవత్సరంలో విద్యాభ్యాసించి ఇప్పటికి 34 సంవత్సరాలు గడి చిన ఆత్మీయ కలింగన సమ్మేళన వేదికలోఅందరూ ఒకచోట సమా హంలో చిన్ననాటి జ్ఞాపకాలతో ఒకరికొకరు పంచుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు.సుఖ దుఃఖాలు పాలుపంచుకొని చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని చదివిన పాఠశాల నాడు గురువు లు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈరోజు వివిధ



స్థాయిలో స్థిరపడ్డా మనిపూర్వవిద్యార్థులు తెలిపారు అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ! ఇలా మీరు మమ్ములను గుర్తించుకోని మీరు చూపించిన గౌరవం ప్రేమ ఎప్పటికీ మర్చిపోలేని ఆ రోజుల్లో మీరు చేసిన అల్లరి చేష్టాలు ఇప్పటికీ మాకు గుర్తుందని అన్నారు. మీరందరూ జీవితంలో స్థిరపడి కుటుంబ సమేతంగా ఆనందంగా ఉన్నారంటే దానికి మించింది ఏముంది అదే మాకు అభినంద నీయం సంతోషంతో ఉందని గురువులు మల్లయ్య, దిగంబర్, కిష్టయ్య,జగదీష్,సాంబశివ్,, శాంత,ధనలక్ష్మి అన్నారు.ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలింగన సమ్మేళనంలో 1991- 92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అటవీశాఖ కార్యాలయం ముందు యాదవుల నిరసన

**జన్నారం,నవంబర్9(ప్రజాజ్యోతి):** గొర్రెల,మేకల కాపర్లైన యాదవులను అటవీశాఖ అధికారులు వేధిస్తూ, దుర్భాషలాడుతున్నారని యాదవ నేతలు ఈ రోజు మంచిర్యాల జిల్లా జన్నారం ఎఫ్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, ఆ తర్వాత ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు.దండేపల్లి మండలంలోని అక్కపెల్లిగూడకు చెందిన ఉడుతల సత్తన్న జువ్విగూడలోని తన చేనులో ఆకు కోయడానికి వెళ్తుండగా, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అడ్డుకొని నానా బూతులు తిట్టి, ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లిందని, ఆ వాహనం ఇప్పించి, న్యాయం చేయాలని, అడవుల్లోకి వెళుతున్న గొర్రెల, మేకల కాపరులైన యాదవులపై అటవీ శాఖ అధికారుల వేధింపులాపాలని యాదవులు డిమాండ్ చేశారు.

# చెడిపోయిన రోడ్డుకు మరమ్మత్తుల

✦ మాజీ సర్పంచ్, పూలబోయిన జ్యోతి, వెంకటేష్,, కుమారుడు పుట్టిన రోజుసందర్భంగా....

**చింతలమానేపల్లి:నవంబర్ 09,(ప్రజాజ్యోతి). ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం రెబ్బన గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగూడ నుండి ఆడేపల్లి వెళ్ళే మార్గంలో రోడ్డు చెడిపోవడంతో ఎడ్ల బండ్లు పశువులు మేతకు వెళ్ళాలంటే నానా అవస్థలు పడుతున్నా విషయాన్ని తెలుసుకున్న రెబ్బన గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పులబోన జ్యోతి వెంకటేష్ ఆధ్వర్యంలో వారి కుమారుడు వంశి కృష్ణ 11వ పుట్టిన రోజు సందర్భంగా ట్రాక్టర్ల ద్వారా మొరం వేసి మరమత్తులు చేయించి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి రోడ్డు చెడిపోవడంతో రైతులు ఎడ్ల బండ్లు పశువులు మేతకు వెళ్ళాలంటే నానా విధాలుగా ఇబ్బందులు పడుతున్నా విషయాన్ని కొందరు రైతులు తమకు సమాచారం ఇవ్వడంతో తన కుమారుడు వంశి కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా శ్రమదానం చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు బీజేపీ నాయకులు మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి






**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

**పలువురు ఉపాధ్యాయులకు సన్మానం**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవ వేడుకలు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒక ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, పండితుడు, భారతదేశపు తొలి విద్యాశాఖ మంత్రి. ఆయన అసలు పేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలం పేరు. ఆయన నవంబర్ 11, 1888న మక్కాలో జన్మించారు. దేశ విద్యా వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన జన్మదినం నవంబర్11న భారతదేశంలో జాతీయవిద్యా దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా వారి జన్మ దినము పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాలక మందిర్ ఉన్నత పాఠశాలలో జావా ఎన్ జి వోల బేస్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు అబుల్ కలాం అజాద్ ప్రాముఖ్యత గూర్చి వ్యాస రచన పోటీలను నిర్వహించారు. అనంతరం బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ, బెస్ట్ ఫ్రెండ్స్ ఎన్ జి ఓ ఆధ్వర్యంలో ఉర్దూ సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు, కవులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ మాట్లాడుతూ అబుల్ కలాం అజాద్ భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడిగా, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. స్వాతంత్ర్యం తర్వాత భారతదేశపు మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. దేశ విద్యా వ్యవస్థను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారు. విద్య యొక్క ప్రాముఖ్యత కొరకు ఆయన ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం తలపెట్టిన సొసైటీ సభ్యులను అభినందించారు.

# మొక్కజొన్న, సోయాబీన్‌కు మద్దతు ధరతో కొనుగోలు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** జిల్లా రైతుల కోసం మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, సోయాబీన్ పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, నార్నూర్ ప్రాంతాల్లో ప్రారంభించగా, సోయాబీన్ కొనుగోలు కేంద్రాలు ఆదిలాబాద్, జైనథ్, బేల, భీంపూర్, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు తమ పంటలను శుభ్రపరచి, తేమశాతం మొక్కజొన్నకు 14%, సోయాబీన్‌కు 12% మించకుండా ఎండలో ఆరబెట్టి, గ్రామాలవారీగా కేటాయించిన తేదీల్లో సంబంధిత కొనుగోలు కేంద్రాలకు తేవాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలను మించిన పంటను కొనుగోలు చేయబడదని స్పష్టం చేశారు. రైతులు తమ పంట నాణ్యతపై అనుమానం ఉంటే ముందుగా కొంత నమూనా తీసుకెళ్లి సంబంధిత మార్కెట్‌యార్డులో పరీక్షించుకోవచ్చని, ప్రమాణాలు సరిపోతేనే పంటను తీసుకురావాలని సూచించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాల వివరాలు,సందేహాల నివృత్తి కోసం రైతులు ఫోన్ నెంబర్: 6300001597 ను సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు.

## చలి పరిస్థితులు నెల కొన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో నవంబర్ 11 నుంచి 19 వరకు తీవ్ర చలి పరిస్థితులు నెలకొనున్నందున ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వేదర్ మన్ విడుదల చేసిన మ్యాప్ ప్రకారం జిల్లాలో 9%-%12 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు పడిపోయే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఉదయం, రాత్రి వేళల్లోచలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, అనారోగ్యంతో ఉన్న వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే మాత్రమే ఇళ్ల నుంచి బయటకు రావాలని, బయటకు వెళ్లేపుడు వెచ్చని బట్టలు, మఫ్లర్లు, తలపాగలు వాడాలని సూచించారు. పల్లెల్లో, పట్టణాల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా మంటలు వేసుకునేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, గ్యాస్ హీటర్లు, కట్టెల మంటలు వాడేటప్పుడు పిల్లలను దూరంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. రాబోయే రోజుల్లో వాతావరణ మార్పులు, చలి తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**ఇచ్చోడ రూరల్, నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** ఇచ్చోడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంప్ ముగింపు కార్యక్రమం బోరిగామ, గాంధీనగర్ లో జరుగుతున్న శీతాకాల శిబిరం ఏడు రోజులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఇచ్చోడ ఎస్ ఐ పురుషోత్తం పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ వ్యతిరేకత, సైబర్ నేరగాళ్ల గూర్చి జాగ్రత్తల గూర్చి వివరించారు. విద్యార్థుల సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి శంకర్, ఎన్ ఎస్ ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ హింగోలి సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రభాకర్, పాఠశాల హెడ్ మాస్టర్లు,గ్రామ సర్పంచులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం రాక రైతుల పరిస్థితి అగమ్య గోచరం

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 9, (ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం రాక రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న ఆవేదన వ్యక్తం చేశారు. గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన రైతులతో కలిసి తమ నష్టపోయిన పంటలను పరిశీలించి, ఆరుగాలం కష్టించే అన్నదాతకి గత ఆగస్టు 16వ తేది నుండి అక్టోబర్ 4 వ తేది వరకు కురిసిన మొంత తుఫాన్ వరకు కురిసిన అకాల అతి భారీ వర్షాలతో వివిధ రకాలైన ప్రధానంగా పత్తి, సోయాబిన్, మొక్క జొన్న వివిధ రకాలైన ఆకు, కూరగాయలు, పంటలు నష్టపోయినా పరిస్థితి కనిపించిందని అన్నారు. గత ఆగస్టు 19 తేదీన ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించి, నష్టపోయిన పంటలకి ప్రతి ఎకరాకి 10 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఎంతోకొంత ఆర్థిక సపోర్ట్ అందిస్తారని ఎదురు చూసి ఇంత వరకు కూడా ఏ ఒక్క రైతుకి కూడ పంట నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు.ఆదిలాబాద్ జిల్లాలో దాదాపుగా 18, వేల 310 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ఇచ్చిన రిపోర్ట్ ఆధారం గానే పరిహారం ఇవ్వవలిసి ఉన్నా, ఇప్పటి వరకు దాదాపుగా 80 రోజులు గడిచిపోయిందని కాని రైతుల ఆర్థిక పరిస్థితి ఆగమ్యాగోచరంగా ఉందని ఆయన అన్నారు. పండించిన పంటలని ప్రభుత్వాలు కొనుగోలు చేయకపోవడంతో ఎటు పాలుపోలేక గత్యంతరం లేక ప్రయివేట్ వ్యాపారస్తులకి అతి తక్కువ ధరకి అమ్ముకోవలసిన పరిస్థితి ఉందని ఆయన అన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి ఇలాంటి తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న పంట నష్ట పరిహారాన్ని వెంటనే రైతులకు అందించే విధంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులు జి జనార్దన్, యూ అశోక్, సుదర్శన్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

